
సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 22, నవంబర్ 2023 పేజీలు - 8

# పై మెరుగుల ప్రచార ఆర్భాటమే బారాస ది...?

## ప్రజల నాలుకల్లో నానుతున్న ఏనుగు

## కాస్త.. కూస్తో... నేను ఉన్నాను అంటున్న కమలం, హస్తం పార్టీలు



***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***

ఎన్నికల సమరంలో పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ ప్రధాన పార్టీలు మరింత డీలపడిపోతున్నాయి. సూర్యాపేట జిల్లా కేంద్రం నియోజకవర్గం ఆసక్తికర పోరుకు కేంద్రంగా నిలుస్తుంది అనడంలో సందేహాలు లేవనే చెప్పవచ్చు. గడిచిన రెండు పర్యాయములు విజయం సొంతం చేసుకున్న బారాస ఈ దఫా గడ్డు పరిస్థితిలు ఎదురుకోక తప్పదేమో. ఈ విషయంలో రాజకీయ విశ్లేషకుల నుండి సామాన్య ఓటర్ వరకు అవునని సమాధానం వస్తుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు వివిధ సందర్భాలలో ఏదో ఒకచోట ప్రాతినిధ్యం వహించిన వారే. బహుజన సమాజ్ పార్టీ నుంచి బరిలో ఉన్న వట్టే జానయ్య యాదవ్‌కు ఈసారి అవకాశం ఇద్దాము అన్న తీరుగా ప్రజల మనోభావాలు ఉన్నట్లు ఓటర్ నాడీ ద్వారా తెలుస్తుంది. బహుజన రాజ్య లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఎస్పీలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో జరిగే పాలన కోసం ప్రజలు బిఎస్పీకి పట్టం కట్టేందుకు సమాయత్తమవుతున్నారు. అందుకోసం సూర్యాపేట జిల్లాలో ఏనుగును ఆదరించే పరిస్థితులు ఎక్కువ కనపడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రెండు పర్యాయములు శాసనసభ్యులుగా ఎన్నికై మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన జగదీశ్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో కొంత ఏమరపాటుతో ఉన్న తీరే ఆయనకు ఇబ్బందికర పరిస్థితి తెచ్చిపెడుతున్నాయా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు సూర్యాపేట నుంచి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి కూ డా కొంత ప్రజలలో స్పందన కరువవు తుందన్న మాటలకు సైతం కొదువలేదు. మొత్తానికి ఈ నెల 30న జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ నాటికి ఇదే పరిస్థితి కొనసాగితే ఏనుగుకు తిరుగులేదా అన్న పరిస్థితులు సూర్యాపేట నుంచి వెలువడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ పరిస్థితులు ఇలా ఉండగా ప్రజలలో ఏనుగుతో ఎంతోకొంత పోటీగా కేవలం భాజాపా, అస్సం పార్టీలు ఉండే అవకాశాలు ఉండగా, బారాస మరింత బలహీనపడి నాలుగో స్థానానికి పరిమితమే అవకాశాలు ఉన్నట్లు సైతం సర్వేలు వెల్లడిస్తున్నా యి. అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడి నిరుద్యోగ యువ తకు దక్కాల్సిన ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు తప్పు దారిలో నియమకాలు చేసుకొని నిరుద్యోగ యువతకు అర్హత కు ఉన్న అవకాశం దక్కని పరిస్థితికి ప్రస్తుత పాలకులే కారణ మన్న విమర్శలు నిరుద్యోగ జేఏసి నుంచి వ్యక్తం అవుతు న్నాయి. ఏదిఏమైనా తెలంగాణ శాసనసభ ఎన్నికలలో విప్లవా త్మక మార్పుతో కూడిన ఫలితం సూర్యాపేట కేంద్రంగా రావ డం ఖాయం అన్న రాజకీయ పక్షాల వాదనలే కాకుండా వివిధ సంస్థలు నిర్వహిస్తున్న సర్వేలలో కూడా జానయ్య యాదవ్ ఏనుగు గుర్తు ముందంజలో ఉండే అవకాశాలకు కొదవ లేదన్నది ఇక్కడ వ్యక్తం అవుతున్న అభిప్రాయాలకు అద్దం పడుతుంది.

# మిర్యాలగూడలో ఢీ అంటే ఢీ





మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లు ఎత్తులకు పై ఎత్తులతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ టికెట్ కేటాయించనప్పటికీ బరిలో ఉంటా అంటూ నామినేషన్ సమయంలోనే భారీ జన సమీకరణ చేసి మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులతో పాటు రాష్ట్ర నాయకత్వాన్ని ఔరా అనిపించి ఒక్కసారిగా రాజకీయ సమీకరణలు మార్చ గలిగినంత జన సమీకరణ చేసి జన ప్రభంజనంతో ఇక మిర్యాలగూడ బిఎల్ఆర్ దే అన్నట్లుగా చర్చ జరిగేటట్లు చేయడంతో కమ్యూనిస్టులతో పొత్తులు విఫలమైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిగా మిర్యాలగూడ నుంచి బిఎల్ఆర్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించడంతో నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి, కానీ వరుసగా రెండు పర్యాయాలు విజయం సాధించి తన దగ్గరకు పని అంటూ వచ్చిన ఎవరికైనా చేయగలిగే ప్రతి పనిని చేస్తూ వ్యాపార వర్గాల్లో, రాజకీయ వర్గాల్లో కరప్షన్ లేని నేతగా పేరు తెచ్చుకుని కొన్ని సందర్భాల్లో వివాదాస్పద మాటలు చేసి ఇబ్బంది పడ్డప్పటికీ తన మార్కు రాజకీయంతో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌కి ముందే ప్రచారంలోకి తీసుకుపోయిన ప్రస్తుత మిర్యాలగూడ

మిగతా 2లో







నల్లగొండ పట్టణంలోని పానగల్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

# అందరికీ... జై...

- తెలివిగా వ్యవహరిస్తున్న ఓటర్లు
- అభ్యర్థుల తరపున నిర్వహించే అన్ని ప్రచారాలకు
- హాజరవుతున్న జనం
- మా ఓటు నీకే అంటూ తలలు ఊపుతున్న ఓటర్లు
- ఓటు ఎవరికి వేస్తారో అన్న అయోమయంలో అభ్యర్థులు







***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఉత్కంఠ రేపుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పట్టు సాధించేందుకు ఓ వైపు అధికార పార్టీ శేణులు సన్నద్ధం అవుతుండగా మరో వైపు కాంగ్రెస్ ఇతర పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం అన్ని వాధాల కృషి చేస్తున్నారు. ఒక వైపు నాయకులు తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేస్తుండగా మరో వైపు ఓటర్లు తెలివిగా ప్రచారానికి వచ్చి ప్రతి పార్టీకి జై కొడుతున్నారు. ప్రచారానికి వెళ్లిన నాయకులు కార్యకర్తలతో పాటు అభ్యర్థులు సైతం ఆందోళనలకు గురి అవుతున్నారు. ఓటర్లు ఎవరికి ఓటు వేస్తారో అన్న పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారన్న అంశం ఉత్కంఠ రేపుతుంది. ఓ పక్క ముఖ్యమంత్రి కెసిఆర్ తో ఆశీర్వాద సభలు, మంత్రులతో రోడ్డు షోలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. అదే విధంగా కాంగ్రెస్ అభ్యర్థులు కూడా తమ అధినాయకులతో రోడ్డుషోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నారు. అభ్యర్థులు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వార్డుల వారీగా ఇంటింట ప్రచారం నిర్వహిస్తు ఓటర్లను కలుస్తూ తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. బిజెపి కూడా జాతీయ నాయకులతో సభలు, రోడ్డుషోలు నిర్వహిస్తు ప్రచార హోరు సాగిస్తున్నారు. ఐతే ఓటర్లు మాత్రం ఏ అభ్యర్థి పిలిచినా కూడా సభలకు, ర్యాలీలకు వెళ్తూ రోజుకొక పార్టీ శాలువలతో హాజరవుతాన్నరు. ఓటర్లు కూడా రాజకీయ నాయకుల లాగా పూటకో పార్టీ జెండాలతో దర్శనమిస్తున్నారు.ఏ అభ్యర్థి ఐనా తమకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేయగా మీకే అంటూ ఓటర్లు తలలు ఊపుతున్నారు. దీంతో పోటీ చేసిన అభ్యర్థులు ఓటర్లను చూసి ఆందోళన చెందుతున్నారు. వార్డుల ప్రచారాలకు మహిళలు పెద్ద ఎత్తున ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. నియోజకవర్గాల్లో నాయకులు ఒకే పార్టీలో ఉండకుండా రోజుకో పార్టీ లో చేరుతున్నారు. ఓటర్లు కూడా రోజుకో పార్టీకి జై కొడుతున్నారు. ఇంతకు ఓటర్లు ఎవరికి ఓట్లు వేస్తారనే సందేహం అభ్యర్థుల్లో నెలకొంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకునేందుకు గెలుపు గుర్రాలను రంగంలోకి దించింది. గెలుపోటములపై ఏమాత్రం సంబంధం లేకుండా ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు అన్ని రకాల అంశాలకు దూరంగా ఉంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో పట్టు సాధించేందుకు అటు కాంగ్రెస్...ఇటు బిఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయి. అభ్యర్థులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తేనే ప్రయోజనాలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో అభ్యర్థులు మాత్రం నువ్వా...నేనా...అన్న విధంగా ప్రచార హోరు సాగిస్తున్నారు. ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపతారో వేచి చూడాల్సిందే!

# అభివృద్ధి చేసా మరోసారి ఆదరించండి



వివరాలు 2లో

# 18వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలో 18వ వార్డులో శివసాయి నగర్, గణేష్ నగర్ లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. వార్డు ఇన్‌చార్జీ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఓరుగంటి శ్రీనివాసరావు, కొవ్వూరి వీరయ్య, మల్లు జగన్నాథంరెడ్డి, ఉప్పుల వీరయ్య, యుగంధర్, త్రివేణి, నాగమణి, రహీమా పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

## ఎమ్మెల్సీ, ఎన్నికల ఇన్‌చార్జీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రైవేట్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్సీ, ఎన్నికల ఇన్‌చార్జీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఆవిష్కరించారు. నాయకులు ఖలీల్ అహ్మద్, రఫీ, నర్సిరెడ్డి, సురేష్, శ్రీనివాసరావు, బాబు, మాధవరావు, భాస్కర్, వెంకటాచారి పాల్గొన్నారు. ప్రచారం చేశారు.

# అభివృద్ధి చేసా మరోసారి ఆదరించండి

## బిఆర్‌యస్ అభ్యర్థి రవింద్ర కుమార్



డిండి,మేజర్‌న్యూస్; డిండి మండల పరదిలో ప్రతి గ్రామానికి కావల్సినంత ప్రదాన్యత ఇచ్చి అబివృద్ధికి తన వంతు కృషి చేశానని, మరింత అబివృద్ధి చేయుటకు మరో సారి ఆవకాశం ఇవ్వాలని, కారుగుర్తుపై ఓటు వేసి అత్యదిక మేజార్టితో గెలిపించాలని, బిఆర్‌యస్ దేవరకొండ అభ్యర్ధి రామావత్ రవింద్రకుమార్ కోరారు. ఆయన మంగళవారం మండల పరదిలోని శాంతిగూడెం, కందుకూర్, నిజామ్‌నగర్, రామాంతాపూర్, రుద్రాయిగూడెం, సింగరాజ్‌పల్లి తదితర గ్రామాల్లో ఎన్నిలక ప్రచారం పార్టి శ్రేణులతో కలిసి మ్ముమ్మరంగా సాగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఆయనకు ఘనమైన స్వాగతం పలికి గ్రామాల్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టి నాయకులు ఎమ్మెల్యే అభ్యర్ధి రవింద్రకుమార్ మాట్లాడతు, ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల అవసరాలను తీర్చిందని అన్నారు. ఇప్పుడు మరికోన్ని పథకాల ద్వార మహిళలకు, సౌభాగ్యలక్ష్మి పథకం పేరుతో ప్రతి మహిళకు నేలకు 300 వేల రు॥లు ఇవ్వన్నుట్లు , రెండువేల పెన్షన్‌ను 5 వేలకు పెంచుతు, 12 వందల వంటగ్యాస్‌ను 4 వందలకు తగ్గించుటకు తగిన నిర్ణయాలు తీసుకున్నందున ప్రజలె ఆలోచించాల్సి వుందని అన్నారు. ఆరు పథకాలు అంటు కాంగ్రేస్ పార్టి పనికిమాలిని పథకాలతో ప్రజల ముందుకు రాబొతుందని , తెలంగాణ ప్రభుత్వం కల్పించిన పథకాలను పోందిన వారందరు వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ విదంగా ఆయా గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా సాగించారు. ఈసందర్భంగా కందుకూర్ గ్రామంలో 50 కుటుంబాలు, రామాంతాపూర్ గ్రామంలో మరో 50 కుటంబాలు కాంగ్రేస్ పార్టి వీడి బిఆర్‌యస్‌లో ఎమ్మెల్యే రవింద్రకుమార్ సమక్ష్యం లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తకు పార్టి అన్ని విదాలుగా అండగా వుంటుందని అన్నారు. దేవరకొండలో పార్టి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు మరల ఆమలు కావాలంటే దేవరకొండలో రవింద్రకుమార్ ఎమ్మెల్యేగా , రాష్ట్రంలో కెసీయార్ ముఖ్యమంత్రిగా గెలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, కంకణాల వెంకట రెడ్డి, జడ్పిటిసి మాదవరం దేవెందర్ రావు, ఎమ్‌పిపి మాదవరం సునిత జనార్దన్ రావు, మండల పార్టి అధ్యక్షులు ఆర్.వి. రావు, యూత్ అధ్యక్షులు మల్‌రెడ్డి విష్ణువర్దన్ రెడ్డి,భగవంత్ రావు రాఘవాచారి, నల్ల పెద్దయ్య, కిషన్ నాయక్, రమేష్ నాయక్, జగన్‌లాల నాయక్, టి. నాగార్జున్ రెడ్డి, శ్రీనివాస రావు, మేకల కాశన్న, బల్మూల తిరుపతయ్య, ప్రశాంత్ రావు, సూరి, విష్ణు, కాలం జాన్ రెడ్డి, అబ్దుల్లా, వెంకటయ్య, పేట రాద, గోలి రాంరెడ్డి, జంగా రెడ్డి పాల్గోన్నారు.

# మిర్యాలగూడలో ఢీ అంటే ఢీ

(మొదటిపేజీ తరువాయి)

బిఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు నామినేషన్ కి ముందు కేసీఆర్ సభను దిగ్విజయం చేసి నప్పటికీ కంగ్రె స్ అభ్యర్థి బత్తు లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా చేసిన జన సమీకరణతో అనూహ్యంగా ఊహించని స్పందన వచ్చిన నేపథ్యలో తన ప్రచారాన్ని వేగవంతం చేసే బల నిరూపణ దిశగా జన సమీకరణ చేసేందుకు వీలుగా మిర్యాలగూడ కేటీఆర్ రోడ్‌షోను ఏర్పాట చేసి కాంగ్రెస్ జన సమీకరణకు ధీటుగా సమీకరణలు చేసి సభను సక్సెస్ చేయడంతో ఇరువురు అభ్యర్థుల నడుమ రాజకీయం నువ్వా.. నేనా.. అన్న చందంగా తయారైంది. గత 30 సంవత్సరాలుగా పరోక్ష ప్రత్యక్ష రాజకీయాల్లో తన మార్కు రాజకీయాన్ని చూపిస్తూ అని ఆటుపోట్లను చూసి నా నేతగా ఎదిగి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలన్న కసితో ముందుకు దూసుకుపోతున్న భాస్కర్ రావుకు పటిష్టమైన నాయకత్వం క్యాడర్ తో పాటు బలమైన వర్గాల మద్దతు ఉండడం అంతకుమించి గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న సంబంధాలతో పాటు ఇతర పార్టీ నాయకులతో గ్రామస్థాయిలో ఉన్నటువంటి ప్రత్యక్ష పరోక్ష సంబంధాలు అతనికి కలిసి వచ్చే అంశంగా ఉండగా, కాంగ్రెస్ అభ్యర్థి బిఎల్ఆర్ కు మాత్రం ఆదిలోనే తనకు టికెట్ రానివ్వకుండా చేసినటువంటి అదే పార్టీకి చెందన నాయకత్యం రాష్ట్ర పార్టీ ఆదేశాలతో సఖ్యతగా ఉన్నట్లు మెలుగుతున్నప్పటికీ ఓటు బ్యాంకు రాజకీయాలలో వారు ఎంత మేరకు సహకరిస్తరో క్యాడర్ లో ఉన్న అసంతృప్తులు చల్లారి పూర్తి స్థాయిలో సహకారం ఏ విధంగా అందిస్తారో వేచి చూడాలి. ప్రస్తుల రాజకీయాల్లో ఈరోజు పార్టీలో ఉన్న వారు మరుసటి రోజు మరో పార్టీకి మారుతున్నట్లే మిర్యాలగూడ నియోజకవర్గంలో రోజురోజుకు చేరికలు ఇరు పార్టీల్లో ఉంటుండడం చివరికి ఎవరిది పై చేయి అవుతుందో తెలియని గందరగోళ పరిస్థితులు ఏర్పడడం తో ఇటు రాజకీయ వర్గాల్లో అటు ఓటర్లలో రాజకీయ చర్చ జోరుగా సాగుతుంది. సిపిఎం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జూలకంటి రంగారెడ్డి మరొక ప్రయత్నంగా పోటీలో నిలబడ్డప్పటికీ ఏ మేరకు ఓటర్లను చేట్చ గలుగుతారో సిపిఎం పార్టీ చీల్చే ఓట్లపై కూడా కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుప ఆధారపడి ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. తొమ్మిది రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు ఎవరిని ఆదరిస్తారో వేచి చూడాలి మరి.

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో

# కాంగ్రెస్‌లో చేరిన అంకిరెడ్డిగూడెం సర్పంచ్

## ముద్ధం సుమిత్ర సత్తయ్య గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బుధవారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ ముద్ధం సుమిత్ర సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితోపాటు ముద్దం మహేష్, బద్దం చేతన్, ముద్దం రాజు, మోడపు సాయి, బెడద రఘు, ముద్దం వినయ్, తాళ్ల మోహిత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, యాట శంకరయ్య, నల్ల నరసింహ, సుర్వి వెంకటేశం, ముద్దం రాజేష్ బొమ్మని సాయి పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అబ్దుల్ మాలిక్



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అబ్దుల్ మాలిక్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. శాంతినగర్, లకారం, బొజ్జగూడెతండ, రెడ్లకుంట, కూచిపూడి, కూచిపూడితండ గ్రామాల్లో ప్రచారం చేశారు.


**FORMAT C-1**

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25-09-2018 of Hon'ble Supreme Court in WP(C) No.536/2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.))

Name and address of candidate: **Madagoni Srinivas Goud, R/o Plot No.76, H.No.6-1-34/16, Old Venkateshwara Colony, Nalgonda Town & District - 508001.**

Name of political party: **BHARATIYA JANATHA PARTY (BJP)**

Name of Election: **TSLA-GENERAL ELECTION-2023**

Name of Constituency: **92 - NALGONDA**

I, **Madagoni Srinivas Goud**, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Pending Criminal Cases

| Sl. No. | Name of the Court | Case No. & Police Station | Status of Case | Sections of Acts concerned and brief description of Offence |
|---|---|---|---|---|
| 1. | Not Known (Notice not served yet) | 212/2020 Nalgonda I Town PS | Not Known (Notice not served yet) | 143, 188, 341, 452, 504 R/w 149 of IPC. Unlawful Assembly |
| 2. | Not Known (Notice not served yet) | 231/2020 Nalgonda I Town PS | Not Known (Notice not served yet) | 143, 332, 353, 452 R/w 149, 188 of IPC and 7(1)(a) of CLA 1932. Unlawful Assembly |
| 3. | Not Known (Notice not served yet) | 641/2021 Vanasthalipuram PS | Not Known (Notice not served yet) | 323, 342, 506 of IPC and 3(2)(Va) of SCs & STs (POA) Act. Threatening |

Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of the Court and date of order | Description of offences & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1. | NIL | NOT APPLICABLE | NOT APPLICABLE |

## కోదాడలో కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ సాధించడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యం



నడిగూడేం, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆదిమళ్ళ సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ ల పై ప్రచారం చేసిన అనంతరం యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడలో ఉత్తమ్ పద్మావతిని గెలిపించేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి గుండు మహేందర్, యూత్ కాంగ్రెస్ గ్రామ శఖ అధ్యక్షులు ఎలుగూరి నాగరాజు, ఉపాధ్యక్షులు కాసాని శివకృష్ణ, మండవ నర్సయ్య, బాణాల సతీష్, మేకపోతుల మహేష్, సందీప్, ఎలయ్య తదితరులు పాల్గొన్నారు.

### బహుజన రాజ్యాధికార సభకు

## ఛలో సూర్యాపేట....



గుండాల, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఎస్పీ అధికారంలోకి తీసుకురావ డమే లక్ష్యంగా ముఖ్యఅతిథిగా వచ్చేస్తున్నటువంటి భావి భారత ప్రధాని ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కుమారి మాయావతి రేపు సూర్యాపేటలో జరగబోయే బహుజన రాజ్యాధికార సభకు రానున్నారు. కావున భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం.

## పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపిలోకి శంకర్ నాయక్

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః ఈ సారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పడాల శ్రీనివాస్‌ని గెలిపించుకుని మా తండాలను అభివృద్ధి చేయించుకుంటామని రామోజీ నాయక్ తండా సర్పంచ్ భర్త శంకర్ నాయక్, జెతిరం తండా గ్రామ ప్రజలు అందరు మంగళవారం రోజున పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుండి బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పడాల శ్రీనివాస్ బీజేపీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా అని, ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తాను అని అన్నారు.





## కాంగ్రెస్ శ్రేణుల ముమ్మర ప్రచారం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నడంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండలంలోని కుదబక్షపల్లి ఎంపిటిసి తుమ్మల వరప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా హాజరై ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. అనంతరం తుమ్మల వరప్రసాద్ మాట్లాడుతూ మునుగోడు అభివృద్ధి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోటే సాధ్యమైందని అన్నారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా అస్త్రంతో ప్రభుత్వాన్ని మునుగోడు కాళ్ల దగ్గరికి తీసుకొచ్చాడని తెలిపాడు. ఆపద వచ్చిందంటే వెంటనే స్పందించే వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని ఆయన తెలిపారు. మునుగోడులో అత్యధిక భారీ మెజార్టీతో ఆయన గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ, నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఊరిపక్క జంగయ్య, వెంకటేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణులను ఆదుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః నాయి బ్రాహ్మణులను ఆదుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ప్రతి సెలూన్ షాపుకు 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ, హుజూర్‌నగర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సుతారి శ్రీనివాస రావు అధ్యక్షతన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షులు సుతారి శ్రీనివాసరావు, శిల్ప శ్రీనివాస్, సర్పంచి అద్దంకి సైదయ్య, నాయి బ్రాహ్మణుల సోదరి, సోదరీమణులు పాల్గొన్నారు.


# Format C-1

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **Pilli Rama Raju Yadav, H.No:13-5-41/2, Akkalaigudem, G.V. Gudem Road, Nalgonda, Telangana State, India-508001**

Name of the Political Party : **ALL INDIA FORWARD BLOC**

Name of the Election : **GENERAL ELECTION TSLA 2023**

Name of the Constituency : **92 - NALGONDA**

**I, PILLI RAMA RAJU YADAV,** a candidate for the above mentioned election; declare for Public Information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No | Name of the Court | Case No. and dated | Status of Case (s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM,Nalgonda | Cr.No. 12/2023 | For appearance | U/s 341,143,290 IPC Without Permission from the Government Birthday Celebration at Public Road. |
| 2 | Sessions Court, Nampally, Hyderabad. | Cr.No. 298/2018 | For appearance | U/s 188 IPC Violated the model code of conduct rules of Election commission of india. |
| 3 | Spl JFCM for Exice & Pro Offences at Nalgonda. | Cr.No. 07/2023 | For appearance | U/s 341, 290 IPC Without Permission from the Government inconvenience to the general public. |
| 4 | Spl JFCM (Mobile Court) Nalgonda | Cr.No 282/2021 | For appearance | U/s 143,188, R/W 149 IPC Violated the Covid-19 model code of conduct rules of MLC Elections. |
| 5 | Spl JFCM (Mobile Court) Nalgonda | Cr.No. 08/2023 | For appearance | U/s 143, 341, 290 IPC Unlawfully moter cycles and cars by using DJ Sound Boxes and Fire Crackers. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No | Name of Court & date(s) of order(s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | Not Applicable | Not Applicable | Not Applicable |

Sd/- **PILLI RAMA RAJU YADAV**
92 - Nalgonda

సూర్య



# ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

*నల్గొండ జిల్లా బ్యూరో*





మంగళవారం నల్గొండ పట్టణంలోని కె.పి.కె. జూనియర్ కళాశాలలో ప్రిసైడింగ్ అదికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్‌కు ఒకరోజు ముందు,పోలింగ్ రోజు ఎన్నికల సిబ్బంది చేయాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి విషయాన్ని తెలియజేసే హ్యాండ్ బుక్‌లు ఇప్పటికే పంపిణీ చేశామని, అందాయా అని అధికారులను అడిగారు. ఎన్నికలలో నిర్వహించవలసిన విధులు గురించి మూడు విడతలుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి మాస్టర్ ట్రైనర్‌లచే అవగాహన కలిగించినట్లు తెలిపారు. నవంబర్ 30వ తేదీన జరగబోయే పోలింగ్ కు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. పి.ఓ., ఏ.పి.ఓ.లు పోలింగ్ సిబ్బంది తేది: 29 వ తేదీన ఉదయం 8 గంటలకల్లా మీకు కేటాయించిన నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని రిపోర్ట్ చేయాలని ఆయన ఆదేశించారు. ఆ నియోజకవర్గంలో మీకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకొని, సంబంధిత సెక్టార్ అధికారిని సంప్రదించాలని ఆయన తెలిపారు. సెక్టార్ అధికారుల సూచనల మేరకు నిర్ణీత కౌంటర్ నుండి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రిని తీసుకోవాలన్నారు. ఎన్నికల సామాగ్రిని తీసుకున్న తర్వాత చెక్ లిస్ట్ ప్రకారం తప్పనిసరిగా చెక్ చేసుకోవాలన్నారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే వెంటనే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈవీఎం మిషన్ల సీల్ ట్యగ్స్, వివి పాట్‌ల పేపర్లోడు, అడ్రస్ ట్యాగ్స్, మొదలగునవి కచ్చితంగా ఉన్నాయా లేవా అని నిర్ధారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రిటర్నింగ్ అధికారి రవి, శిక్షణా నోడల్ అధికారి రాజ్ కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు. పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగానికి పెసిలి టేషన్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.పి.కె. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన పెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ విధులు నిర్వహించనున్న పి.ఓ., ఏ.పి. ఓ.లు, ఓ. పి.ఓ లకు ఫాం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి నవంబర్21,22,25 తేదీలలో శిక్షణా కార్యక్రమం సందర్భంగా ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపే ఆరు నియోజకవర్గాలకు ఆరు బాక్స్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించనున్న పి.ఓ., ఏ.పి.ఓ.లకు శిక్షణా సందర్భంగా నవంబర్ 21,22 తేదీలలో, ఓ.పి.ఓ.లు నవంబర్ 25న వేరే జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఈ నెల 26,27 తేదీలలో నల్గొండ పట్టణం కె.పి.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.

# బిజెపిలోకి చేరికలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిస్టాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన అధ్యక్షుడు జజుల నరేష్ గౌడ్‌తో పలువురు యువజన నాయకులు సికేనిమెట్ల మధు, జాజుల వంశీ గౌడ్‌లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి మేనిఫెస్టో పట్ల ఆకర్షితులై బిజెపి మండల నాయకులు సురిగి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చల్లమల్ల కృష్ణారెడ్డి వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ వేదాంతం గోపీనాథ్, దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సురిగి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళారులు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహిం చారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. అనంతరం సుదర్శన హెూమం, నిత్య తిరు కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహించారు. పాత గుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 17,29,912.

# యాదగిరిగుట్టలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో కొండపైకి ఆటోలను డిసెంబర్ 3వతేదీన ఎన్నికల ఫలితాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలులోకి వచ్చిన తరువాత ఆటోలను కొండపైకి అనుమతిస్తామని ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన కేటీఆర్ రోడ్‌లో స్వయంగా కేటీఆర్ తెలుపటంతో ఆటో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక వైకుంఠ ద్వారం ముందు డప్పు చప్పుళ్లతో, టపాకాయలు పేల్చి, పాలాభిషేకం చేసి ర్యాలీ నిర్వహించారు. పలువురు ఆటో కార్మికులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు పేలి మెల్లి శ్రీధర్ గౌడ్, కార్మిక విభాగం మండల ప్రెసిడెంట్ ర్యాకల రాజు, యూనియన్ అధ్యక్షులు గుండు సాయిలు గుండు సంతు, నల్ల మాస ఆంజనేయులు, హర్షల నాగరాజు, కొమ్మ గాని సత్యం, కంసాని శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కూసుకుంట్లకు మద్దతుగా ఆయన సతీమణి ప్రచారం

మర్రిగూడ, మేజర్ న్యూస్: మునుగోడు అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి అరుణ మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆమె మర్రిగూడ ప్రజలను ఓటు వేయాలని అభ్యర్థించారు. వర్తక వాణిజ్య షాపు యజమానులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆమె వివరించారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసినట్లు ఆమె ఓటర్లకు తెలిపారు. వృద్ధాప్య, వికలాంగ ,వితంతు



పింఛను అందిస్తూ పేద ప్రజల పక్షాన ప్రభుత్వం ఉన్నదని ఆమె పేర్కొన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటరు మహాశయులను వేడుకున్నారు. మండల కేంద్రంలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, మండల ప్రచార కార్యదర్శి కొలుకులపల్లి యాదయ్య, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, ఆ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

## కూసుకుంట్ల గెలుపును కాంక్షిస్తూ

# లక్కారంలో ఇంటింటి ప్రచారం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లక్కారంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ భీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కానుగు శివ కుమార్, ఆధ్వర్యంలో మునుగోడు భీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, బుధవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కానుగు నరసింహ, దేశట్ల రాజు, ఎర్ర శ్రీనాథ్, గ్యార శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకాలలో

# కేంద్ర ప్రభుత్వం వాటా ఉంది

## కేంద్రమంత్రి శోభా కరందలాజే

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందని కానీ కేసీఆర్ ప్రజలకు తెలవని ఇవ్వట్లేదని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కేంద్రమంత్రి శోభా కరందలాజే అన్నారు భారతీయ జనతా పార్టీ నార్కట్‌పల్లి మండలంలో అమ్మనబోలు గ్రామంలో ఎన్నికల ర్యాలీలో తెలంగాణ పాల్గొని అనంతరం మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి నకరేకంటి మొగులయ్య కు మద్దతుగా ప్రజలు నిలువాలని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని రానివ్వడం లేదని కేంద్రం నుంచి లక్షల ఇళ్లకు డబ్బులు ఇచ్చిన ఇప్పటివరకు ఒక ఇల్లు కట్టలేదని ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడు బాగుపడాలంటే అది కేవలం భారతీయ జనతా పార్టీకే సాధ్యమని ప్రతి ఒక్కరు బిజెపికి మద్దతుగా నిల్చని బిజేపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఆర్ ప్రదీప్ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా దళిత మోర్చ అధ్యక్షులు గోలి ప్రభాకర్, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, మండల అధ్యక్షులు కొరివి శంకర్, తాటిపాముల శివకృష్ణ, నరసింహ, జిల్లా నాయకులు రాపోలు సంతోష్, ఎడమ పురుషోత్తం రెడ్డి, పాల్వాయి భాస్కర్ రావు, రాపోలు గాయత్రి, రమేష్, మహేష్ పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన

# అరు గ్యారంటీలకు ప్రజల్లో అనూహ్య స్పందన

### పోకల దేవదాస్



చిట్యాల, మేజర్‌న్యూస్ : నకిరేకల్ నియోజకవర్గంలో చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా జిల్లా నాయకులు పోకల దేవదాస్ ఆధ్వర్యంలో గడప గడపకు ఓటర్లను కలుస్తూ చిరు వ్యాపారస్తును కలుస్తూ వేముల వీరేశం చెయ్యి గుర్తుకు ఓటు వేయవలసిందిగా అభ్యర్థించారు అనంతరం మాట్లాడుతూ రాబోయేది రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెను వెంటనే ఆరు గ్యారెంటీలు ప్రతి లబ్ధిదారునికి అందజేస్తామని తెలియజేశారు. ముఖ్యంగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కురకపోయిందని కచ్చితంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు అనూహ్య స్పందన వస్తుందని ప్రజలు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని డిసైడ్ అయిపోయారు అదేవిధంగా నకిరేకల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేపూరి యాదయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎద్దుల పురి కృష్ణ, మధు, ముప్పా ముత్తిరెడ్డి, మన్నెం సైదులు, సాగర్ల గోవర్ధన్, సైదులు, శ్రీకాంత్, వీరయ్య, జిట్ట చంద్రకాంత్, రమేష్ పాల్గొన్నారు.

### అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే

# కెసిఆర్‌ను 3వ సారి ముఖ్యమంత్రిని చేద్దాం

### ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్



తుంగతుర్తి, మేజర్ న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గం2014 ముందున్న పరిస్థితులతో పోల్చుకుంటే 2014 తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంచే అభివృద్ధి జరిగిందని, అదేవిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి కెసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి గాదర్ కిషోర్ కుమార్ ప్రజలను కోరినారు. మంగళవారం అన్నారం, సంగెం, గుడి తండా గ్రామాలలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపిస్తే రైతుబంధు ఎకరానికి 16000 ఇవ్వడం జరుగుతుందని, ఆసరా పెన్షన్లను 5000 రూపాయలకు పెంచడం జరుగుతుందని అన్నారు.నియోజకవర్గం మారుమూల ప్రాంతంలో ఉండడం చేత వైద్యం కోసం నియోజకవర్గ ప్రజలు పడే ఇబ్బందులను చూడలేక 100పడకల ఆసుపత్రికి సైతం శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. కరువు కాటకాలతో బీడు భూములతో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గాన్ని కాళేశ్వరం జలాలతో95000 ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేసిన ఘనత కెసిఆర్, కిషోర్ కుమార్‌లదే అన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి జరగాలంటే తిరిగి ఎమ్మెల్యేగా గాదరి కిషోర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, ఎంపీపీ గుడగాని కవితా రాములు గౌడ్ మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, సంఘం సర్పంచ్ ఏస మల్ల సుశీల సామిల్, నల్లు రామచంద్ర రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ దొంగర శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శ్రీశైలం పాల్గొన్నారు.

# కుంభం గెలుపు కోసం గుర్రం లక్ష్మారెడ్డి ప్రచారం

### ప్రచారంలో పాల్గొన్న రెడ్ల రేపాక గ్రామస్తులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీని ప్రజలే గెలిపిస్తారని అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామంలో ప్రచారం నిర్వహించామని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు అయితే ప్రతి ఒక్క కుటుంబానికి న్యాయం జరుగుతుందని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు స్థానికుడైన కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు మరియు బ్యాలెట్‌లో మొదటి గుర్తు హస్తం హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో అనిల్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఎంపిటిసి నోముల మల్లేష్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు దేశ బోయిన బాలస్వామి మార్కెట్ డైరెక్టర్ కందుల శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి గాడి పల్లి యాదయ్య ఎన్ఎస్ యుఐ మండల ఉపాధ్యక్షులు బద్దం మత్స్యగిరి మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ పాషా కందుల మహేష్ సిరికొండ జాంగిర్ అంబటి రఘు జివ్వగాని శ్రీహరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మునుగోడు నియోజకవర్గంలో

# చలమల్ల కృష్ణారెడ్డి గెలుపు ఖాయం

### భాజపా జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గంలో బిజెపి గెలుపు ఖాయమని, చలమల్ల కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని భాజపా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్ ధీమా వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 26, 27, 29, 46 బూతులలో చలమల్ల కృష్ణారెడ్డి కుమారుడు వినయ్ రెడ్డి,తో కలిసి రమణగోని శంకర్, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సేవ్ మునుగోడు అనే నినాదంతో ముందుకు వస్తున్న చలమల్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో దాసోజు బిక్షమాచారి, నల్ల అంజయ్య, కడారి ఐలయ్య, ఊదరి రంగయ్య, బాతరాజు తరుణ్, పెద్దగోని నరేష్, ఎర్ర గణేష్, దుర్గయ్య, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, పర్నే అంజిరెడ్డి, ఎర్ర నరసింహ, బొడ్డు మల్లయ్య, తోర్పునూరి నరసింహ, ఎర్రగోని లింగస్వామి, సత్తయ్య, జగన్, విగ్నేష్, లింగస్వామి, శివ ప్రసాద్, పెద్దగోని పారిజాత, రమేష్, లింగస్వామి, ప్రవీణ్ పాల్గొన్నారు.

### మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం సింగారంలో

# బిఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం మండలంలోని సింగారం గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండలంలోని సింగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు గడప గడపకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అభివృద్ధి సంక్షేమ అందయాన్నరు. మునుగోడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.మునుగోడు నియోజక వర్గం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డినీతోనే అభివృద్ధి సాద్యం అవుతంది అని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేర్చిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గుర్తు కారు గుర్తు మీద ఓటు వేయల్నారు. ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ సర్పంచ్ గుర్రాల పరమేష్,వార్డ్ సభ్యులు గుర్రాల సురేష్, సీనియర్ నాయకులు సోమగోని రమేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా సుఖేందర్, కట్టముల శేఖర్ రెడ్డి, కట్టా రామ్ రెడ్డి, నకరికంటి చిన్న ముసలి,కారింగు యాదయ్య, షేక్ దస్తగిరి, సోమ గోని రామస్వామి, గుర్రాల లచ్చయ్య, జినుకుంట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుంభం సమక్షంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక







భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో మంగళవారము భూదాన్‌పోచంపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీలు కొమిరెల్లి నర్సింహా రెడ్డి, బడుగు దానయ్య, దేశ్‌ముఖి మాజీ సర్పంచ్ ముత్యాల బాలరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సిద్దగోని రంగయ్య గౌడ్, మండల పరిధిలోని దంతూరు గ్రామానికి చెందిన 1వ వార్డు సభ్యులు లింగస్వామి, 2వ వార్డు సభ్యులు పి.పాండమ్మ, 8వ వార్డు సభ్యులు ఎం.సత్తిరెడ్డితో సహా పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మండల నాయకుడు మన్నె వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోరుగంటి రవిందర్, ఉపసర్పంచ్ బోదాసు శ్రీనివాస్, పల్లెల రమేష్, బోదాసు ఈదయ, దోటి శివ, గోరుగంటి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

***ఇంద్రియాల గ్రామ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక :*** భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామ సర్పంచ్ దొడ్డి అలివేలు మంగళవారం భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో వారితో పాటు 40 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకిలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం





రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గత ఐదేళ్ల కాలంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, రాబోయే నకిరేకల్ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ప్రజలు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని, సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రవ్వ అనసూర్య, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి,ఎడ్ల కృష్ణారెడ్డి, ఈడెం శ్రీనివాస్, కర్రె రమేష్, పున్న వెంకటేశం, నర్సింహా తదితరులు పాల్గొన్నారు. సిరిపురం గ్రామంలో నకిరేకల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం మండలంలోని సిరిపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామంలో నిధులతో అనేక అభివృద్ధి పనులకు చేపట్టారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు ప్రజలు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని, సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షులు కూనూరు ముత్తయ్య గౌడ్, నాయకులు గాదె శంకరయ్య, దోర్నాల శ్రీరాములు, పోలేపక కృష్ణ, కంకల లింగ స్వామి, గండికోట కూమార్, రమేష్ గౌడ్, గాదె రామచంద్రం పాల్గొన్నారు.

# ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

చిట్యాల, మేజర్‌న్యూస్ : నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9, 10వ వార్డ్ ముత్యాలమ్మగూడెంలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశ పెట్టిన అరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో కోనేటి కృష్ణ,ఏర్పుల పరమేష్,జిట్టా చంద్రకాంత్, ఎస్.కె ఇబ్రహీం, బొబ్బల రామ్ రెడ్డి, ఏళ్ల మల్లేష్,కొసనపు అశోక్, సాగర్ల గోవర్ధన్, మన్యం సైదులు, కొసనం మహేష్, పాల శివ, కళ్లెం నరసింహ, కుక్కల దిలీప్ టిల్లు, ఎస్ కే జావిద్, సీపీఐ నాయకులు సల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో చెన్నారం గేటు సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జేత్యతండాకు చెందిన మూఢావత్ రవి(35) అనే వ్యక్తి హైదరాబాద్ వెళ్లి తన ద్విచక్ర వాహనం పై తిరిగి వస్తుండగా హైదరాబాద్-సాగర్ రహదారిలో చెన్నారం గేటు సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. రవి తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. మృతుని భార్య మంగి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు కొండమల్లేపల్లి ఎస్సై వీరబాబు తెలిపారు.

# మాదిగల ప్రధాన శత్రువు గాదరి కిశోర్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్: మాదిగల ప్రధాన శత్రువు గాదరి కిషోర్ అని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకుడు బోడ సునీల్ మాదిగ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని ఇటుకులపహడ్ గ్రామంలో ఎమ్మార్పిఎస్ ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజక వర్గంలో మాదిగ సామాజిక వర్గం ఓట్లు 60వేలకు పైగా ఉన్న ఈ నియోజక వర్గంలో మాదిగలకు రక్షణ కరువైందన్నారు. ఈ 10 సంత్సరాల కాలంలో మాదిగలపై మాదిగలపై ఎన్నో కే సులు , ఎన్నో ధాడులు చేసిన ఈ బీఆర్ఎస్ పార్టీకి మాదిగలు బుద్ధి చెప్పాలన్నారు. తిరుమలగిరి ఆత్మీయ సమ్మేళనంలో మాదిగ నా కోడుకులు అని మాదిగజాతి హృదయాలను గాయం చేశారన్నారు. ఇలాంటి సమయంలోనే మాదిగలు సరైన గుణపాఠం చెప్పడానికి సిద్ధం కావలని అన్నారు. ఈ తుంగతుర్తి నియోజక వర్గ స్థానికుడైన మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామేల్ గెలుపుకై తుంగతుర్తి నియోజకవ వర్గంలో మాదిగలు ఎకం కావాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎవరు ఎన్ని కుట్రలు తవాటిని చిత్తు చేసి మందుల సామేల్‌ను భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జి ఎర్ర రాములు మాదిగ, పోలేపాక దాసు మాదిగ, అయిలపాక అనిల్ మాదిగ, చింతల రమేష్ మాదిగ, గద్దపాటి బిక్షం మాదిగ, దేవరకోండ కృష్ణమూర్తి మాదిగ, ఎమ్మార్పిఎస్ ఇటుకులపహడ్ గ్రామ నాయకులు ఇంద్రకంటి సుధీర్ మాదిగ, పోడేటి బిక్షం, పోడేటి మహేంధర్, తాటిపాముల శోభన్ బాబు, తాటిపాముల సురేష్, రాంబాబు, మాతంగి శివ, బన్ని, శ్రీధ ర్, ఎల్లయ్య, చిప్పలపెల్లి వెంకన్న తదితురులు పాల్గోన్నారు

# ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కోమ్మాయిగుడంలోని మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక రమేష్, మంగళవారం నార్కట్ పల్లిలోని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సమక్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



చిరుమర్తి లింగయ్య రమేష్‌కు గూలభీ కండువా కప్పేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం, నాయకులు గురజాల రాంరెడ్డి, బాలగోని గణేష్,వీరమళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఓటెయ్యండి

## కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడులో ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టినా నిజాయితీగల మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఓటెయ్యండి అని కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం మండలంలోని సింగారం, రత్తిపల్లి, గంగోరిగూడెం, జమస్తాన్‌పల్లి, గుండ్లూరిగూడెం, రావిగూడెం, జక్కలీ వారిగుడేం వెలగల గూడెం గ్రామాలలో కోడలు తరుణ్యా సంకీర్తరెడ్డి, మిత్ర పక్షాలతో కలిసి ఎన్నికల ప్రచార నిర్వహించారు. ప్రతి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ న్యాయాన్ని గెలిపించండి ధర్మం వైపు నిలబడండి అని ఓటర్లను కోరారు. కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎటువంటి వారో మునుగోడుకే కాదు తెలంగాణ రాష్ట్రం మొత్తానికి తెలుసు అన్నారు. ఏ కుటుంబానికి ఆపద వచ్చినా ఆ కుటుంబం కష్టాలను తొలగించి బాగుపడే విధంగా ఆదుకునే పెద్ద మనసున్న నాయకుడు అని అన్నారు. న్యాయం కోసం అభివృద్ధి కోసం పోరాడి మళ్లీ మీ ముందుకు వచ్చారన్నారు. మునుగోడును దత్తత తీసుకుంటున్నామని చెప్పి ఉప ఎన్నికల్లో ఎన్నో ప్రలోభాలు పెట్టి గెలిచిన బిఆర్ఎస్ నాయకులు ఏమి ఒరగబెట్టలేదనీ దుయ్యబట్టారు. కుటుంబంలో మాకు ఎంత సమయం ఇస్తాడు ప్రజలకు ఎంత సమయం ఇస్తాడో నేను దగ్గరనుంచి చూస్తున్నన్నారు. ప్రతి నిమిషం మునుగోడు ప్రజలకు సేవ గురించి పరితపించే వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణలో సీఎం కెసిఆర్ పాలనలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు లేవు కొత్త రేషన్ కార్డులు లేవు, ఇండ్లు లేక అరిగొస పడుతురాన్నరు.అన్ని వర్గాల సంక్షేమం గురుంచి ఆలోచించే కాంగ్రెసు ఆరు గ్యారెంటీ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలకు గ్యారంటీగా ఇచ్చే పథకాలన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల అమలు అవుతాయా అని అనుమానాలు పెట్టుకోవద్దు అని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ అమలు చేస్తారన్నారు. అవినీతిని అరికడితే జరగరానిది ఏదీ ఉండదు అన్నారు. అవినీతిని అరికడితే అన్ని జరుగుతాయి అని తెలిపారు. మీరందరూ జాగ్రత్తగా ఆలోచించి చేతి గుర్తుపై ఓటేసి ఆపద్బాంధవుడైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లను కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు జడ్పిటిసి నారబోయిన స్వరూప రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, మాజీ ఎంపీపీ పోలగొని సత్యం, గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాన్నురి విష్ణువర్ధన్ రెడ్డి, సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి, ఉప సర్పంచ్ వట్టి వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు పోగుల జానకి ప్రకాష్, ఉప్పునూతల రమేష్ ,జిల్లా వెంకటేశ్వర్లు ,మాజీ ఉప సర్పంచ్ జంగం రాములు, కందుకూరి శంకర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంభం వెంకట్ రెడ్డి, కుంభం భూపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు పాలకూరి చందు, కుంభం దయాకర్ రెడ్డి,జంగం చంద్రశేఖర్, సాయి, ఉప్పునూతల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్లిస్తాం

## టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి..





చివ్వెంల, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు ఇస్తామని హస్తానికి ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకుందామని కాంగ్రెస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గుంజలూరు, గుంపుల, తిరుమలగిరి, వల్లభాపురు, ఉంద్రుగొండ గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రజలు భారీగా పాల్గొని కోలాటాలతో స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా వివిధ పార్టీల కార్యకర్తలను పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ అమరారపు శ్రీనివాస్ గజమాలతో సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ గురించి వివరించారు. పార్టీలో చేరిన వారు టిఎస్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బొల్లికొండ సైదులు, వార్డ్ మెంబర్ ఐతరాజు రామ్, మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య, ముత్యాలమ్మ, సరిత, రమణ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే కొనారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శోభ రెడ్డి, వీరయ్య, సమీర్, మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

# నాసా విద్యార్థులకు కిట్ల పంపిణి




నల్గొండ అర్బన్ న్యూస్ః జిల్లా కేంద్రంలో శావాజీ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో నాసీ ప్రోగ్రాం లో పాల్గొన్న విద్యార్థులకు మహాత్మాగాంధీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బిక్షమయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల విద్యతోపాటు విజ్ఞానదాయకమైన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మల్లంపాటి శ్రీధర్ శ్రీవిద్య డిజిఎం సుధాకర్ కో ఆర్డినేటర్ సుజన రాథోడ్, ప్రిన్సిపల్ రాఘవేంద్ర డీన్ శేఖర్ వర్మ, ఇన్చార్జి రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి గాదరి కిషోర్‌తోనే సాధ్యం

## గాదరి కమల కిషోర్

నూతనకల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి గాదరికిషోర్ తోనే సాధ్యమవుతుందని గాదరి కిషోర్ కుమార్ సతీమణి గాదరి కమల కిషోర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను, అమలు చేసే సంక్షేమ పథకాలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. నియోజకవర్గంలో గత పాలకుల కాలంలో నిత్యం హత్యలు అత్యాచారాలతో రక్తపాతంగా ఉన్న నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కిషోర్ కే దక్కిందని అన్నారు. మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఎర్రపహాడ్ ఎంపిటిసి గాడుదుల రజిత లింగరాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి సతీమణి చూడి దివ్య, మహిళ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పైళ్ళ శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామంలో ఇంటి ఇంటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజ కవర్గ అభివృద్ధి పైళ్ళ శేఖర్ రెడ్డి తోటి సాధ్య మైందని మరింత అభివృద్ధి జరగాలంటే వారిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్ రెడ్డి,ఎంపీటీసీ అమృత ధర్మారెడ్డి, ఉప సర్పంచ్ నారి రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సరసాని నర్సిరెడ్డి ,వారాల రామచంద్రారెడ్డి, బొక్క మల్లారెడ్డి, వారాల వెంకట్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంకల్ప యాత్రకు

# స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

చౌటుప్పల్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాలని ఆకాంక్షిస్తు ముట్టినేని వీరయ్య ఆధ్వర్యంలో ఆలేరు లో చేపట్టిన వికలాంగుల సంకల్ప యాత్ర మంగళవారం చౌటుప్పల్ మండల కేంద్రానికి చేరుకుంది.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్, మండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా గౌడ్, లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వికలాంగుల సంకల్ప యాత్ర లో బాగంగా రాహుల్ గాంధీ చిత్ర పటానికి పాలాభిశేకం చేశారు. యాత్ర నిర్వహిస్తున్న వికలాంగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేతరాజు అచ్చయ్య, కాసర్ల శ్రీనివాసరెడ్డి, కొయ్యడ సైదులు, బొబ్బిళ్ళ మురళి, పందుల రాజేష్ గౌడ్, తిరుపతి రవీందర్, చెరుకు లింగస్వామి గౌడ్, ఊదరి మహేష్, దిలీప్,గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ దేశ గాని సతీష్ గౌడ్, కాంగ్రెస్ వికలాంగుల ఇంచార్జ్ ఎర్ర వీరయ్య, మునుగోడు కోఆర్డినేటర్ బర్రె శంకర్, ఊదరి లింగస్వామి, అరిగే శ్రీనివాస్, పాలకూర విష్ణు, తదితరు పాల్గొన్నారు.




**FORMAT C-7**

**(For Political Parties to publish in the news papers, social media platforms & website of the party)**

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates.

(As per the Commissioner's directions issued in pursuance of the Order dated 13-02-2020 of the Hon'ble Supreme Court in Contempt petition (C) No.2192 of 2018 in WP (C) 536 OF 2011)

Name of Political Party : **BHARATHIYA JANATHA PARTY**
Name of Election : **Telangana State Legislative Assembly-2023**
Name of the Sate/UT : **TELANGANA**
(1) **Name of the Constituency : ALAIR-97**
Name of the Candidate : **PADALA SRINIVAS**

| S.No. | | | |
|---|---|---|---|
| 1 | **Criminal antecedents** | | |
| | A | Name of the offence | U/S 34,427,427 IPC & U/S 3,PDPRA |
| | B | Case No. | CC.417/2021 |
| | C | Name of the Court | PRL-I-JCJ-Bhongir |
| | D | Whether charges have been framed or not (Yes/No) | Yes |
| | E | Date of Conviction if any | No |
| | F | Details of punishment undergone,if any | NA |
| | G | Any other information Required to be given | NIL |
| 2 | The reasons for the selection of the candidate Selection shall be with reference to the qualifications achievements and merit of the candidate,and not mere "winnability" at the polls (not more 100 words) | | He is Social Worker and Educationalist |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | This Candidate as good Reputation in the Society for his Social Service |

Sd/- Bangaru Shruthi
General Secretary, BJP Telangana Unit.

# వడ్డెర కులస్తులంతా కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్







కోదాడ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలోని వడ్డెర కులస్తులంతా ఖచ్చితంగా కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్ కోరారు. పట్టణంలోని అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వడ్డెర కుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ వడ్డెర కులస్తులను ఆప్యాయంగా, ప్రేమగా పలుకరించారు. మళ్లీ రెండోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. వడ్డెర కులస్తులు చప్పట్లు కొడుతూ, కేరింతలు కొడుతూ సంతోషం వ్యక్తం చేశారు. గజమాలతో మల్లయ్యను సన్మానించారు. చింతల కొండలు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. కౌన్సిలర్ రమ శ్రీనివాస్, చింతల నాగేశ్వరరావు, బత్తుల ఉపేందర్, చింతల లింగయ్య, పుల్లయ్య, తురక పిచ్చయ్య, చందు నాగేశ్వరరావు, నయీం, సంపెట ఉపేందర్, వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిక

## మాజీ ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ బిక్షమల్లు

నడిగూడేం, మేజర్‌న్యూస్ : మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చాకిరాల మాజీ సర్పంచ్ రాంపల్లి బిక్షమల్లు, మీసాల శ్రీనివాస్, నూకపంగు వెంకటేశ్వర్లు,చిర్ర రమేష్, చెరుకుపల్లి బొందయ్య, రెడ్డి సైదయ్యలతో పాటు 20 కుటుంబాల వారికి మాజీ ఎమ్మెల్యే పద్మావతి పార్టీ కండువాలు కప్పి అహ్వానించారు.ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూతుకూరి వెంకట రెడ్డి,మండల నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, చాకిరాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాంపల్లి వెంకటేశ్వర్లు, చేకూరి శివ,గంటెపంగు నరసింహారావు,చేకూరి నాగరాజు, మాతంగి శ్రీను, యాతాకుల సునీల్, చేకూరి ఉదయ్, మహేష్,సత్య, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.



# మనహయాంలోనే అభివృద్ధి..

## రైతు బంధును పుట్టించిందే టిఆర్ఎస్ బిజెపికి ఓటు వేస్తే మోరిలో వేసినట్టే సూర్యాపేట ప్రజా ఆశీర్వాదసభలో ముఖ్యమంత్రి కేసీఆర్



సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగించారు. రైతులకు తమ భూములపై హక్కులు



కల్పించడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసేసి భూమాత పేరుతో భూమేత కార్యక్రమానికి పాల్పడే అవకాశం ఉందని విమర్శించారు రైతు సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఇప్పటికీ ఏడాదికి పదివేల రూపాయలు ఇస్తున్నామని, తిరిగి మళ్ళీ టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే 16 వేలకు పెంచుతామని చెప్పారు. ఎన్నికల సమయం కావడంతో ప్రజలు అయోమయానికి గురి కాకుండా అభ్యర్థి గుణగణం పార్టీల చరిత్ర గమనించి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసమే టిఆర్ఎస్ పార్టీ పుట్టిందని గుర్గు చేశారు. నాలుగు దశాబ్దాలుగా తెలంగాణను నీళ్ల ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డాడు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తుంటే పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కేవలం మూడు గంటలు కరెంటు చాలని, ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతు బంధ దుబారా అని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూమాత భూమేతగా మారే ప్రమాదం ఉందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి టిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేటలో 7500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి, సంక్షేమం కోసం వెచ్చించి అభివృద్ధి చేశామని రాష్ట్ర విధ్యత్ శాఖ మంత్రి టిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తెలిపారు. ప్రజా ఆశీర్వాద సభలో మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్‌రావు, నంద్యాల దయాకర్ రెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ

# కామిశెట్టి భాస్కర్ ఇంటింటి ప్రచారం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ 18 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కామిశెట్టి భాస్కర్ గుప్తా ఆధ్వర్యంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, బుధవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాసోజు లింగాచారి, గోవర్ధన్ చారి, రామలింగం, రహమాన్, కాసోజు మధు, ఓర్సు రాజు, శివ, సంతోష తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధిని గుర్తించి ఆదరించాలి

## పోలేపల్లి ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు, ఇంటింటికి ప్రచారం – కంకణాల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ అభివృద్ధిని గుర్తించి ఆదరించాలి అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామంలో దేవరకొండ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ గడ్డ మీద గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు అంత బిఆర్ఎస్ పార్టీ వెంటనే ఉన్నారు అని ఆయన అన్నారు. అబద్ధపు ప్రచారలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముద్దం జోగయ్య, కొప్పుల రాములు, పడకంటి రాజు, ఉపసర్పంచ్ శేఖర్, కొప్పుల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల రాములు, తిరుపతి, ఉకొండ గిరి, పడకంటి. మల్లేష్, దుర్గయ్య, జర్నలిస్ట్ శంకర్, పిట్టల మల్లయ్య, పిట్టల యాదయ్య, సిద్ధగొని. ముత్యాలు, ఆలంపల్లి వెంకటయ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మందుల సామేల్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## రాష్ట్ర నాయకులు దేశ్‌ముఖ్ జెన్నారెడ్డి వివేక్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : స్థానికుడు, ఉద్యమకారుడు, సహృదయుడు, గుణశీలి, సుపరిచితుడయిన తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేశ్‌ముఖ్ జెన్నారెడ్డి వివేక్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో సామేల్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం చేయుచూ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదవాడికి గుర్తింపు లభిస్తుందని, మంచి జరుగుతుందని అన్నారు. అనంతరం వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిని పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యాస జనతా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మస్కపురం వెంకన్న, స్థానిక సర్పంచ్ మరాటి రామస్వామి, ఉప సర్పంచ్ మధు, వెంకన్న, సాయి రెడ్డి, ఉపేందర్, చంద్రయ్య, సందీప్ పాల్గొన్నారు.

